Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత
దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 183 పేజీలు 8 వెల : 5 మంగళవారం 13 జనవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
ఉత్తేజిత దినపత్రిక UV9
Contact : 94401 40418, 63038 17489



## అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయం

19 నుంచి 31 వరకూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయమని పశు సంవర్ధకశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహించనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టరు, కరపత్రాలను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు, గో జాతులు, శ్రేష్టమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, ఆశిల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధక రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం 1.08 కోట్ల ఆవులు, గేదెలు, 2.31 కోట్ల గొర్రెలు, మేకలు, 10.78 కోట్ల కోళ్లు ఉన్నట్లు తెలిపారు. గతేడాది 13,257 గ్రామాల్లో నిర్వహించిన ఉచిత పశుఆరోగ్య శిబిరాల్లో 10.48 లక్షల పశువులకు వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ టి దామోదరనాయుడు, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సాయిగోపాల్, అసిస్టెంట్ సర్జన్ మురళీమోహన్ తదితరులు పాల్గన్నారు.







2లో..

# అద్భుత రాజధానిగా నిర్మించి చూపుతాం

ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న

నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం

అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

అమరావతిని శ్మశానం..ఎడారి అని అన్నారు వృధా జలాలలు వాడుకుంటే తప్పేంటి అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

## విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా కలెక్టర్లదే

వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్ట్.. రాష్ట్ర విద్యా రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ఉపముఖ్యమంత్రి మరోసారి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు భట్టి. స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనన్నారు. పనులు పూర్తి చేయడానికి క్యాలెండర్ ఖరారు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి వారం ప్రగతి సమీక్ష జరపాలని.. నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి 15 రోజులకు బిల్స్ పేమెంట్ చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ ఆదేశాల ద్వారా ప్రాజెక్ట్ అమలులో వేగం, జవాబుదారీతనం, పారదర్శకత ఉండేలా చూస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఎక్కువ సంఖ్యలో స్కూల్స్ అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కాగా, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్‌గా చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక సమానత్వం, సమగ్ర విద్యా అవకాశాలు అందరికీ అందుబాటులోకి రావాలనేది ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. దేశంలోనే రోల్ మోడల్‌గా, గేమ్ ఛేంజర్‌గా నిలిచేలా ఈ స్కూల్స్ రూపకల్పన చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇన్‌ఫ్రాస్టక్చర్, ఆధునిక సౌకర్యాలు, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా-కరిక్యులర్ యాక్టివిటీస్‌తో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ స్కూల్స్ దోహదపడతాయని రేవంత్ ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 105కి పైగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబడుతోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున స్కూల్స్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. బ్జడెట్‌లో రూ.11,600 కోట్లు, మరిన్ని దశల్లో రూ.21,000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ ద్వారా కుల, మత, ఆర్థిక వివక్షలు తొలగి, అందరూ ఒకే వేదికపై చదువుకునే అవకాశం లభిస్తుంది. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా విద్యను సమానత్వ సాధనంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇవి కేవలం భవనాల నిర్మాణం కాదు.. సమాజంలో సామరస్యం, సమాన అవకాశాలు, భవిష్యత్ తరాల బలోపేతం కోసం చేపట్టిన విప్లవాత్మక అడుగని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## మా ఐదేళ్ల అప్పులు... మీరు 18 నెలల్లో చేశారు

మావి ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు

బాబు చేసినవి రూ.3.02 లక్షల కోట్ల అప్పులు

మాజీమంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు విమర్శలు



2లో..



## తిరుమలలో సమర్ధంగా వైకుంఠ ద్వార దర్శనాలు: పార్ధసారథి

అమరావతి: తిరుమలలో వైకుంఠ ద్వారా దర్శనాలు చక్కగా నిర్వహించామని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దర్శనాలు సమర్థంగా నిర్వహించామనే విషయాన్ని వైకాపా తట్టుకోలేపోతుందని విమర్శించారు. తిరుమలలో అపవిత్రం జరిగిందని దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నినవారంతా పోలీసులకు చిక్కారని, నిందితులు భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులని తిరుపతిలో చెప్పుకొంటున్నారని తెలిపారు.

# సంక్రాంతి వేళ మందుబాబులకు షాక్

అనూహ్యంగా మద్యం ధరలు పెంపు

అమరావతి: కొత్త ఏడాది ప్రారంభమైన కొన్ని రోజులకే.. అది కూడా సంక్రాంతి పండగకు కొన్ని గంటల ముందు మందుబాబులకు ఏపీ ఎక్సైజ్ శాఖ గట్టి షాక్ ఇచ్చింది. కొన్ని రకాల మద్యం బాటిల్స్‌పై రూ.10ల ధర పెంచింది. అన్ని సైజుల బాటిళ్లపై రూ.10 పెంచింది. అయితే కొన్ని బాటిళ్లను మాత్రం అందులో నుంచి మినహాయించింది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.99 ఇండియన్ మేడ్ ఫారన్ లిక్కర్, బీర్, వైన్, ఆర్‌టీడీలకు ఈ పెంపు వర్తించదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



అలాగే బార్లపై విధిస్తున్న అదనపు ఏఆర్‌ఈటీ తొలగింపును అంగీకరిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. బార్లు- షాపుల మధ్య ధరల సమానత్వమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రిటైలర్ మార్జిన్ సుమారు 1శాతం పెంచుతున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించింది. ఇక ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్, బీర్, వైన్ షాప్‌లకు మార్జిన్‌ను పెంచింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

# అద్భుత రాజధానిగా నిర్మించి చూపుతాం

**ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం**
**ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న**
**నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం**
**అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు**




అమరావతి: కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చిత్తే ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు.

తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

**అమరావతిని శ్మశానం..ఎడారి అని అన్నారు**
**వృధా జలాలలు వాడుకుంటే తప్పేంటి**
**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి: రాజధాని అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సిఎం చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. అధికారులతో సమీక్షలో సిఎం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ఎ÷-లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ



న్యూఢిల్లీ: పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు



మహబూబ్‌నగర్: అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్టాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసిండ్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసిండ్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు.

'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ÷÷-లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

# మా ఐదేళ్ల అప్పులు...మీరు 18 నెలల్లో చేశారు



అమరావతి: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పులతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే దాదాపు అదే స్థాయి అప్పులు చేసిందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ఆరోపించారు. జగన్ హయాంలో మొత్తం ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో 18 నెలల్లోనే రూ.3.02 లక్షల కోట్ల అప్పులు చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు అంటే జగన్ హయాంలో చేసిన అప్పుల్లో దాదాపు 90 శాతం అప్పులను కేవలం ఏడాదిన్నరలోనే చేశారని అన్నారు. జగన్ అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని చెప్పిన వారు, చంద్రబాబు అప్పులు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అంటూ ప్రశ్నించారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.69 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చిందని, 90 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించగలిగామని అంబటి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చినా, కూటమి ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.20 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. అలాగే ఎన్నికల హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు 'టైగర్ ఆఫ్ మార్షల్' అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అంబటి, ఆయనకు అనేక సామర్థ్యాలు, కళలు ఉన్నాయని ప్రశంసించారు. అయితే పవన్‌ను అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జనసేన నేతల నెత్తిన ఎక్కి టీడీపీ నేతలు ఆడుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగుళూరులో ఉంటూ వైఎస్ జగన్.. కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలపై స్పందించిన అంబటి, జగన్‌కు ఇక్కడే శాశ్వత నివాసం ఉందని తెలిపారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌ల శాశ్వత నివాసాలు ఎక్కడున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. మీరు నదీ గర్భంలో ఉన్న ఇంట్లో ఉంటున్నారు అంటూ విమర్శలు చేశారు. జగన్ ప్రతీ వారం రాష్ట్రానికి వచ్చి ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. టీడీపీ నేతలు కడుపు మంటతో మాట్లాడుతున్నారని, జగన్ మాత్రం స్ట్రెయిట్ పాలిటిక్స్ చేస్తారని అన్నారు. డొంక తిరుగుడు రాజకీయాలు జగన్ చేయరని స్పష్టం చేశారు. సత్తెనపల్లిలో ఆరేళ్ల పాటు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించామని, గత ఏడాది కొన్ని పరిస్థితుల వల్ల చేయలేకపోయామని తెలిపారు. ఈ ఏడాది ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని, తమ సంక్రాంతి వేడుకలకు పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. మరోవైపు.. దైవాన్ని అడ్డం పెట్టుకుని తుచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జగన్‌ను హిందూ వ్యతిరేకిగా ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీ కుట్రలను వెంకటేశ్వర స్వామి కూడా క్షమించదు అంటూ అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన



హైదరాబాద్: తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ÷ల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉ÷ సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం.




# చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

హైదరాబాద్: వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు.

# పక్కాగా పనిదినాలు..కూలీ అమలు



హైదరాబాద్: వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ–జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.

గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

ఉత్తేజిత దినపత్రిక



# నాటి వీరనారాయణపురమే ....నేటి ప్రాతకోట...!


- ప్రారంభమైన శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు
- తూర్పు ప్రాతకోటలో 15న నాగేశ్వర స్వామి రథోత్సవం
- ప్రత్యేక ఆకర్షణగా అష్టాదశ శక్తి పీఠాలు.. జ్యోతిర్లింగాలు
- సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి శ్రీ నాగేశ్వర స్వామి
- సంక్రాంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరుకానున్న సినీ ..రాజకీయ ప్రజా ప్రతినిధులు
- బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయండి... పలుచాని మహేశ్వర రెడ్డి

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జనవరి 12 -**

దక్షిణ భారతదేశంలో ప్రాతకోట గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది . ప్రాతకోటను 8వ శతాబ్దం కాలంలో వీరనారాయణపురం అని పిలిచేవారు. పూర్వం గ్రామం నడిబొడ్డున నందన గుండ్లు ఉండేవి. ఈ ప్రాంతాలను పాలే గాళ్లు పరిపాలిస్తుండేవారు. వీరనారాయణపురంలో ప్రసిద్ధి చెందిన శ్రీ నాగేశ్వర స్వామి దేవాలయం ఉండేది. గ్రామంలో కలరా వ్యాధి సోకడంతో అక్కడ ప్రజలు భారీగా మృత్యువాత పడ్డారు. ప్రాణాలతో ఉన్నవారు గ్రామం వదిలి పురాతన కోటలో నాలుగు ప్రక్కల బురుజుల మధ్యలో ఇళ్లను నిర్మించుకొని నివాసం ఉండేవారు. దీంతో ఆ గ్రామం ప్రాతకోటగా రూపుమారింది. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రాతకోట గ్రామం నీటి ముంపునకు గురైంది. ఆరు కిలోమీటర్ల సమీపంలో మళ్లీ కొత్త గ్రామాలుగా పడమర ప్రాతకోట,తూర్పు ప్రాత కోట,గ్రామాలు ప్రత్యేకంగా ఏర్పడ్డాయి. ఈ గ్రామాలలో ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. తెలుగు క్యాలెండర్ ప్రకారం విశ్వవసునామ సంవత్సరం శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి దేవాలయంలో జరిగే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకుకన్నుల పండుగగా జరుగుతాయని దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుడు పలుచాని మహేశ్వర రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో సంక్రాంతి సంబరాలు ఇక్కడి నుంచే ప్రారంభమవుతాయని,

12వ తేదీన శిరస్సుల నాగేంద్ర స్వామి వాహనంపై గ్రామంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీలు మరియు మేళతాళాలతో ఊరేగిస్తారు. 13వ తేదీన గంగా నాగేశ్వర స్వామి పెళ్ళికొడుకుగా 14వ తేదీ పూజ హోమం శ్రీ గంగా కళ్యాణ మహోత్సవం పార్వతి నాగేశ్వర కళ్యాణ మహోత్సవం 15వ తేదీన ఉదయం నుండి పూజలు నిర్వహిస్తూ మేళ తాళాలతో పురోహితుల మధ్య అంగరంగ వైభవంగా రథోత్సవం కార్యక్రమం నిర్వహించబడును.




శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి నందు సంతానము లేనివారు కుజదోష పూజలు సతీ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల యొక్క విశ్వాసం మరియు నమ్మకం.ఈ దేవాలయంలో పూజలు చేసుకున్న భక్తాదులకు సంతానం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. శ్రీ నాగేశ్వర స్వామి రథోత్సవంపై అష్టాదశ శక్తి పీఠాలు మరియు జ్యోతిర్లింగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ పలువురు భక్తులను ఆకట్టుకుంటు న్నాయి. ఈ ఆలయ ప్రాంగణంలో పుష్కరిణి విగ్రహం కొలువైనది. ఈ విగ్రహాన్ని పురావస్తు శాఖ వారు గుర్తించారు. 2008 సంవత్సరంలో రూ. నాలుగు లక్షల వ్యయంతో శ్రీ నాగేశ్వర స్వామి పుష్కర ఘాటు నిర్వహించి అప్పటి ప్రభుత్వం తుంగభద్ర పుష్కరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ పుష్కరిణి ఘాటులో స్నానాలు నిర్వహిస్తే సుఖసంతోషాలు వెలువెత్తుతాయని భక్తుల నమ్మకం.




**సాంస్కృతిక కార్యక్రమాలు -**

: సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గ్రామంలో రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు పలుచాని మహేశ్వర రెడ్డి తెలిపారు. పాటలు, జానపద గేయాలు అలరించడానికి రేలారే రేలా విజేత బృందం రానున్నారు. మిమిక్రీ తో పాటు కామెడీ వారి మిత్రబృందం పాల్గొంటారని తెలిపారు.

హాజరుకానున్న సినీ.. ప్రజాప్రతినిధులు ..-: శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి రథోత్సవానికి ముఖ్య అతిథులుగా అమరావతి హైకోర్టు జడ్జి హరినాథ్ రెడ్డి తన సొంత గ్రామమైన తూర్పు ప్రాతకోటకు రానున్నారు .నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల తెదేపా పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. అంతేకాక శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి దైవదర్శనానికి సినీ హీరో మంచు మనోజ్ సతీమణి భూమా మౌనిక రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొంటారని తెలుస్తోంది.

# ఎమ్మిగనూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన.

**రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమన్నీ ఉధృతం చేస్తాం. విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు జేఏసీ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జనవరి 12 ,జిల్లా కేంద్రం ప్రకటించాలని పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఐదు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తూ అందులో భాగంగా ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం సాధన కమిటీ జేఏసీ నాయకులు రాజేష్, రంగయ్య, చిన్ని ప్రసాద్, చార్లెస్, కృపాకర్ రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి ముఖ్యంగా ఎమ్మిగనూరు ప్రాంతం శాంతికి నిలయం వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కలిగిన ఉన్న ప్రాంతం నిరతరం త్రాగునీరు కలిగిన ప్రాంతం ప్రక్కనే తుంగభద్ర నది తీరం కలిగిన ప్రాంతం అన్ని మతాలకు ,కులాలకు అన్నదమ్ములుగా ఆత్మీయత కలిగిన ప్రాంతము మన యెమ్మిగనూరు.

ఎమ్మిగనూరు ప్రాంతం ని అనుకుని ఉన్న మంత్రాలయం,పత్తికొండ,ఆదోని కోడుమూరు వంటి నియోజక వర్గాలు అనుకోని మద్యలో ఉన్న ప్రాంతం ఉన్న ఈ నియోజక



వర్గంలోని ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు నిత్యం వలసలకు బాంబే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు అన్ని ప్రాంతాలకు మధ్యలో ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుంది వలసలను నివారణ చేయవచ్చు జిల్లా కేంద్రానికి అనువైన ప్రభుత్వ భూములు వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యా కేంద్రాలు ఉన్నాయి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉంది. ఈ ప్రాంతంలో అనేక మంది చేనేతనను నమ్ముకొని చేనేతలు నివసిస్తున్నారు కానీ వారికి ఉపాధి లేక వారు నేత నేసిన వస్త్రాలకు స్పందన తగ్గిపోవడం వలన ఎక్కడో ఉన్న గద్వాల,సిరిసిల్ల వంటి వస్త్రాలకు బ్రాండ్ సంపాదించుకొంటున్నారు ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇదే బ్రాండ్ తో దేశ విదేశాలకు వస్త్ర వ్యాపారంగం కు ఆదరణ ఏర్పడుతుంది ఇక్కడ ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా ఉన్నాయి జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి =ఋూ కుడి కాలువ ద్వారా వ్యవసాయ సాగు నీరు కూడా అందుతుంది. అలాగే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే పక్కనే ఉన్నా మంత్రాలయం దేవస్థానం ఉన్నందున దేశంలో ఉండే అనేక భక్తులు వస్తుంటారు వెళుతుంటారు కానీ వారికి అన్ని రకాలుగా ఒక నగరంగా ఏర్పాటు అవుతుంది.ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఆదోని ను పారిశ్రామికంగా జంటా నగరలుగా అభివృద్ధి అవుతాయి అలాగే వెనుకబడిన ఆలూరులో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి రైతాంగం కు లక్షల ఎకరాలు నీరు అందించాలి పత్తికొండ లో రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార రంగం అభివృద్ధి చేస్తే ఈ 5 ప్రాంతలు అభివృద్ధి అవుతాయి.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకొని ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంతో పాటు ప్రక్కన ఉన్న ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు అభివృద్ధి చేయాలని లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బతుకమ్మ, గోవిందమ్మ,రాము,నాని,నాగేష్, అశ్విరదం, ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దిశానిర్దేశం చేసిన మహాత్ముడు స్వామి వివేకానందుడు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జనవరి 12పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారి కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలు, ఆశయాలు, యువతకు అందించిన మార్గనిర్దేశం నేటి తరానికి మరింత ప్రాసంగికమని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి మునిసిపల్ వైస్ చైర్మన్ ు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక, మేధో చరిత్రలో స్వామి వివేకానందుడు చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు. భారతీయ సంస్కృతి, వేదాంత తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప దార్శనికుడిగా ఆయన గుర్తింపు పొందారు. కేవలం ఆధ్యాత్మిక గురువుగానే కాకుండా, యువతను చైతన్యపరిచిన మహా నాయకుడిగా, సమాజ పునర్నిర్మాణానికి మార్గదర్శిగా స్వామి వివేకానందుడు తన జీవితాన్ని అంకితం చేశారు. 1893లో అమెరికాలోని చికాగోలో నిర్వహించిన ప్రపంచ మతాల సభలో స్వామి వివేకానందుడు చేసిన చారిత్రాత్మక ప్రసంగం భారతదేశానికి అంతర్జాతీయ గౌరవాన్ని తీసుకొచ్చింది. “సోదరులారా,





సోదరీమణులారా” అంటూ ప్రారంభమైన ఆయన ప్రసంగం ద్వారా భారతీయ తత్వశాస్త్ర గొప్పతనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందింది. “లేచెండి, మేల్కొనండి, లక్ష్యాన్ని సాధించే వరకు ఆగవద్దు” అన్న ఆయన సందేశం నేటికీ యువతకు జీవన మంత్రంగా నిలుస్తోంది. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలని ఆయన బోధించారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, నైతిక విలువలతో కూడిన యువతే దేశానికి నిజమైన సంపద అని ఆయన స్పష్టం చేశారు. “మానవ సేవే మాధవ సేవ” అన్న సిద్ధాంతంతో సమాజ సేవను ఆధ్యాత్మిక సాధనగా మలిచిన స్వామి వివేకానందుడు, రామకృష్ణ మిషన్ స్థాపన ద్వారా విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాలకు పునాది వేశారు. పేదరికం, అజ్ఞానం, అసమానతల నిర్మూలనే లక్ష్యంగా ఆయన చేసిన సేవలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయినేటి కాలంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, నైరాశ్యం, దారి తప్పే పరిస్థితుల్లో స్వామి వివేకానందుడి బోధనలు మరింత ప్రాముఖ్యత సంతరించుకున్నాయని నాయకులు తెలిపారు. ధైర్యం, ఆత్మవిశ్వాసం, సేవాభావంతో ముందుకు సాగినప్పుడే యువత సార్థకమైన జీవితం గడపగలరని ఆయన చూపిన మార్గం నేటి తరానికి దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడి ఆశయాలను యువత తమ జీవితాల్లో అమలు చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి పట్టణ మహిళ విభాగ అధ్యక్షురాలు లతారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి గుడికల్ అల్తాఫ్ పట్టణ కార్యదర్శి గురువ మాభాషా , 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి , దైవందిన్నే నాగేశ్వర్ రెడ్డి ,సోగనూరు ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి , 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాఖాన్ , పట్టణ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బోయ మని ,పట్టణ కార్యవర్గ సభ్యులు మంజునాథ్ 29 వార్డు నాయకులు కురువ నరసింహులు ,గురుజల సర్పంచ్ వీరస్వామి కోటేకల్ పాపన్న కోటేకల్ వీరేష్, పరమానదొడ్డి హనుమప్ప , బనవాసి ఫారం రాజ్ కుమార్ ,సోగనూరు ప్రతాప్ గౌడ్ , చంద్ర , వేణు ,కోట వీరేష్ , కనకవీడు చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జనవరి 12 పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప ఆధ్వర్యంలో బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ తొగట నరసింహులు, రాష్ట్ర మాజీ ఓబీసీ కార్యదర్శి జగ్గపురం చిన్న ఈరన్న పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ...... యువతకు స్ఫూర్తి, దేశానికి మార్గదర్శి యుగయుగాల మహానుభావుడు స్వామి వివేకానంద. ఆయన అడుగుజాడల్లో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తూ యువతలో స్వాభిమానాన్ని, జాతీయ భావాన్ని, సేవా దృక్పథన్ని నింపిన మహనీయుడు. అలాంటి మహాత్ముని ఆశయాలను ప్రజాసేవలో అమలు చేస్తూ, యువతకు అండగా నిలుస్తున్న నరేంద్ర మోది గారినాయకత్వం అభినందనీయం. యువత శక్తిని విశ్వసించిన ప్రధాని నరేంద్ర మోడీ గారి పాలనలో ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్న యువతకు గౌరవం, అవకాశాలు, భరోసా, లభించాయి అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, ఘనప వీరేష్, ప్రధాన కార్యదర్శి శివ, ఓబిసిలు బండ రవి, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, భాగ్యమ్మ, గిరిజమ్మ, జ్యోతి కుమారి, విరుపాక్షి, గోవింద్ గౌడ్ హేమంత్ కుమార్ జనసేన నాయకులు లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**



జనవరి 12 పట్టణంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.బిఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ డి. నజీర్ అహమ్మద్ గారి నాయకత్వంలో పట్టణ యూత్ నాయకులు సైఫుల్ల , సోహెల్ , బాసీద్ సురేంద్ర , డేవిడ్ . వినయ్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ 15వ వార్డు ఇంచార్జ్ శ్రీ సయ్యద్ ఫయాజ్ శాలువాలతో శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని ఘనంగా సన్మానించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకె శివ ప్రసాద్ , పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి , నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి , మండల ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బుట్టా శివ నీలకంఠ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో 12-01-2026 తేదీన కర్నూల్ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ ముగతి విరుపాక్ష రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కొమ్ము రాజశేఖర్, జిల్లా చేనేత అధ్యక్షులు శ్రీ ఎంకే శివప్రసాద్ తదితర వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొని బుట్టా శివ నీలకంఠ గారికి శుభాకాంక్షలు తెలిపారు.సామాజిక సేవలో బుట్టా శివ నీలకంఠ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# వివేకానంద స్వామి కి ఘనంగా నివాళులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 12:**



ఏపీ ఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ జి నాగముని కర్నూల్ రాజ్యవిహార్ లో ని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించి వివేకానంద స్వామి జయంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం యావత్ దేశానికి స్వామి వివేకానందుని సేవలను గుర్తుచేసుకొని యువత స్వామి వివేకానంద అడుగుజాడల నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ఉమాపతి,నవీన్,చంద్రశేఖర్, హరికృష్ణ,పి ఎస్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్న దర్శించుకున్న :ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 12:**

తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య , మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. అదేవిధంగా వెంకటేశ్వర్లు యాదవ్, సర్వోత్తమరెడ్డి, లింగస్వామిగౌడ్, రమేష్ రెడ్డి, హరి, భాస్కర్ రెడ్డి, సుధాకర్, వేణుగోపాల్ తదితరులు శ్రీవారి దర్శనం చేసుకోవడం జరిగినది.

# యువతకు స్ఫూర్తిదాత వివేకానందుడు

**ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 12:**

స్వామి వివేకానందుడు నేటి యువతకు స్ఫూర్తిదాత ఆయన ఆశయంగా నెరవేర్చేందుకు నడుం బిగించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నివాసం నందు స్వామి వివేకానంద జయంతి కి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వివేకానందుని చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిప్రదాత, భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానందుని సేవలను కొనియారు.నేటి తరం యువత వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అనే ఆయన సందేశం ఎప్పటికీ ఆచరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ?పల్లె రఘురామి రెడ్డి, ?మ్నోటు మురళి,?లాలు ప్రసాద్ (కౌన్సిలర్), ?షేక్ షేక్షావలి (మైనారిటీ నాయకులు), భాను ప్రకాష్ మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మీ బ్యాంక్ ఖాతాకు నామినీ పేరు ఇచ్చారా?




మీకు బ్యాంకు ఖాతా ఉందా? అయితే వెంటనే మీరు నామినీ పేరు యాడ్ చేసుకోవడం మంచిది. బ్యాంకులు సైతం దీనిపై అవగాహన కల్పిస్తున్నాయి. అయితే బ్యాంక్ అకౌంట్‌కి నామినీ ఎందుకు అవసరం? నామినీ పేరు చేర్చకపోతే ఎలాంటి నష్టాలు ఉంటాయి? ఖాతాదారుడి వారసులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా బ్యాంక్ అకౌంట్ అనేది కీలకం. వచ్చే ఆదాయం, చేసే ఖర్చులు.. అన్నిటికీ పొదుపు ఖాతా అవసరమే. ఉద్యోగుల జీతం, పెన్షనర్ల పింఛను, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అన్నీ పొదుపు ఖాతాకే చేరతాయి. ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ ఉండడం అవసరం. అలాగే అంతే ముఖ్యంగా నామినీని యాడ్ చేయడం అవసరమే అంటున్నారు ఆర్థిక నిపుణులు. మరి నామినీ ఎందుకు అవసరం? చేయకపోతే ఏమవుతుంది? ఎలాంటి నష్టాలు ఉంటాయి అనే విషయాలను తెలుసుకుందాం.
నామినీని ఎందుకు నియమిస్తారు? ఖాతాదారుడు అనుకోకుండా మరణిస్తే ఖాతాలోని డబ్బులను ఎవరికి అందజేయాలో తెలియజేయడమే నామినేషన్. బ్యాంక్ అకౌంట్ కు నామినీని జత చేసినట్లయితే ఎలాంటి కోర్టు ఆర్డర్, వారసత్వ ధ్రువీకరణ పత్రం (లీగర్ హెయిర్ సర్టిఫికేట్) లేదా అడ్మినిస్ట్రేషన్ లెటర్ వంటివి అవసరం లేకుండా ఖాతాలోని నిధులను ఖాతాదారుడు నామినీగా నియమించిన వ్యక్తికి బదిలీ చేస్తాయి. ఒక వేళ ఖాతాదురుడు నామినీ నియమించకుండానే మరణిస్తే చట్టబద్ధమైన వారసులు కోర్టు నుంచి వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. అప్పటి వరకు ఖాతాలోని డబ్బులను కుటుంబ సభ్యులు కూడా తీసుకోవడం సాధ్యం కాదు.
వారసత్వ ధ్రువీకరణ పత్రానికి ఎంత ఖర్చు చేయాల్సి వస్తుంది? ఖాతాదారుడు నామినీ యాడ్ చేయని సందర్భంలో అకౌంట్‌లోని డబ్బులు తీసుకునేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కోర్టు నుంచి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలి. ఇందుకు చాలా ఖర్చు చేయాల్సి రావచ్చు. లీగల్ హెయిర్ సర్టిఫికేట్ పొందడం, అఫిడవిట్లు సమర్పించడం, దిన పత్రికల్లో నోటీసులు పబ్లిష్ చేయించడం వంటివి చేయాలి. వివాదస్పద కేసుల్లో ప్రొబేట్ పొందేందుకు రూ. 8 వేల నుంచి రూ. 12 వేల వరకు ఖర్చు చేయాల్సి రావచ్చు. కచ్చితంగా లీగల్ ధ్రువీకరణ పత్రం కావాల్సి వచ్చిన సందర్భంలో ఆ ఖర్చు రూ. 50 వేల వరకు చేరే అవకాశమూ ఉంటుంది. అలాగే ఆస్తులు విలువ పై 4 శాతం కోర్టు ఫీజులుగా చెల్లించాల్సి వస్తుంది.
నామినీగా ఎవరిని నియమించాలి?
చాలా సందర్భాల్లో ఖాతాదారుని చట్టపరమైన వారసుడినే నామినీగా నియమిస్తారు. అయితే, ఇది అన్ని సందర్భాలలో ఒకేలా ఉండకపోవచ్చు. నామినీ, ఖాతాదారుని నిధులకు ట్రస్టీగా మాత్రమే వ్యవహరిస్తారు. చట్టబద్ధమైన వారసులు వాటిని చట్టబద్ధంగా క్లెయిమ్ చేసే వరకు ఆ నిధులకు అతను లేదా ఆమె సంరక్షకుడుగా ఉంటారు. అందుచేత చట్టబద్ధమైన వారసులనే నామినీగా నియమించాల్సి ఉంటుంది.

# ఏడాది తిరగకముందే రెట్టింపు లాభాలు..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీవలి కాలంలో రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. సెన్సెక్స్ 70 వేల మార్కును కూడా తాకింది. అయితే ఇప్పుడు మాత్రం వరుసగా రెండు సెషన్లలో ఒడుదొడుకులకు లోనయ్యాయి. అయినా కొన్ని స్టాక్స్ ఈ సమయంలోనూ మంచి రిటర్న్స్ ఇస్తుండటం విశేషం. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? మార్కెట్లపై మంచి అవగాహన ఉన్నప్పుడు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెట్టడం ఉత్తమమైన మార్గం. స్టాక్ మార్కెట్లలో రిస్క్ ఉంటుంది. రిస్క్‌కు లోబడే పెట్టుబడులు పెడుతుండాలి. అవగాహన లేకుండా ఏదో తొందరలో ఇన్వెస్ట్ చేస్తే మాత్రం పెద్ద మొత్తంలో మోసపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని గుర్తుంచుకోవా లి. ఇటీవలి కాలంలో స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరుతున్న క్రమంలో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో డీమ్యాట్ అకౌంట్లు విరివిగా తెరుస్తున్నారు. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లకు కలిసొచ్చిందనే చెప్పాలి.
బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ రికార్డు గరిష్టాలకు చేరాయి. ఈ డిసెంబర్ నెలలో తొలి వారంలో వరుసగా పెరుగుకుంటూ సెన్సెక్స్ ఒక దశలో 70 వేల మార్కును, నిఫ్టీ 21 వేల మార్కును కూడా అధిగమించింది. అయితే ఇప్పుడు 2 రోజుల వ్యవధిలో నష్టపోతున్నాయి. అయినా ఈ నష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ దూసుకెళ్తోంది.




అదే ఆన్మోల్ ఇండియా లిమిటెడ్. ఈ స్టాక్ ఇవాళ మార్కెట్లు నష్టపోతున్నప్పటికీ లాభాల్లో ఉంది. షార్ట్ టర్మ్‌లో మంచి లాభాలు అందించింది. 6 నెలల్లో 30 శాతానికిపైగా రిటర్న్స్ అందించిన ఈ షేరు ఈ ఏడాదిలో ఇప్పటి వరకు చూసుకుంటే ఏకంగా 115 శాతం పెరిగింది. అంటే ఈ సంవత్సరం ఆరంభంలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద ఏకంగా రూ. 2.15 లక్షలకు చేరేది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 365.10 కోట్లుగా ఉంది. ప్రస్తుతం రూ. 64.15 దగ్గర ఈ స్టాక్ ధర ఉంది. 52 వారాల గరిష్ట విలువ రూ. 66 కాగా.. కనిష్ట విలువ రూ. 26.88గా ఉంది. 2023లో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఆన్మోల్ షేరు ఒకటిగా చెప్పొచ్చు. ఈ కోల్ అండ్ మెటల్లాజికల్ కోక్ సప్లయర్ అండ్ ఇంపోర్టర్ కంపెనీ స్టాక్ ఈ క్రమంలో ఏడాది వ్యవధిలోనే రూ. 30 నుంచి రూ. 64.25కు చేరింది. ఇప్పుడు ఈ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లనున్నట్లు అంచనాలు ఉన్నాయి. లాంగ్ టర్మ్‌లో ఈ షేరు ధర రూ. 87కు చేరొచ్చని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. అంటే ప్రస్తుత ధరతో పోలిస్తే మరో 35 శాతం ఎగబాకుతుందని అంచనా వేస్తున్నారు నిపుణులు. అయితే మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌కు లోబడి ఉంటాయి కాబట్టి.. ఇన్వెస్ట్ చేసేముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

# మాయమైన డైమండ్ రింగ్..

సాధారణంగా మనది చిన్న వస్తువు ఏదైనా పోతే చాలా బాధపడుతూ ఉంటాం. అదే ఖరీదైన వస్తువు పోతే పోలీసులకు కంప్లైంట్ ఇస్తాం. ఇక్కడ ఏకంగా రూ.6.7 కోట్ల విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. అది కూడా ఓ హోటల్‌లో.దీంతో ఆ డైమండ్ రింగ్ ఓనర్ బాధ వర్ణనాతీతం. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. అసలు ఆ రింగ్ ఎక్కడికిపోయింది. పర్యాటకులు, బిజినెస్‌మెన్‌లు దేశ విదేశాల్లో పర్యటనలు చేస్తూనే ఉంటారు. అక్కడ లగ్జరీ హోటల్‌ల లో బస చేస్తారు. అక్కడే తింటూ ఉంటారు. ఇదే విధంగా ఒక హై క్లాస్ హోటల్‌కు వెళ్లిన విదేశీ మహిళకు ఊహించని పరిణామం ఎదురైంది. ఆమె వద్ద ఉన్న అత్యంత విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. దీంతో ఆ విషయాన్ని హోటల్ యాజమాన్యా నికి ఫిర్యాదు చేయడంతో అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను వెతికారు. ఆ హోటల్‌లో మొత్తం అణువణువు గాలింపు చేపట్టారు. 75 వేల యూరోలు అంటే భారత కరెన్సీలో ఆ డైమండ్ రింగ్ ధర రూ. 6.7 కోట్ల పై మాటే. దీంతో ఆ మహిళకు గుండె ఝుల్లుమంది. చివరికి అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను పట్టుకున్నారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది.
మలేషియాకు చెందిన ఓ పర్యాటకురాలు పారిస్‌లోని ఫస్ట్ అరోండిస్‌మెంట్‌లోని ప్రముఖ



హోటల్ రిట్జ్‌కు వెళ్లారు. తన చేతికి ఉన్న డైమండ్ రింగ్‌ను అక్కడే ఉన్న టేబుల్‌పై పెట్టి భోజనం చేశారు. ఆ తర్వాత ఆమె ఆ ఉంగరాన్ని అక్కడే మర్చిపోయి బయటికి వెళ్లిపోయారు. అనంతరం చేతికి ఉంగరం లేదని గుర్తించి వచ్చి చూడగా.. ఆ టేబుల్‌పై డైమండ్ రింగ్ కనిపించలేదు. దీంతో ఆమె హోటల్ యాజమాన్యానికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వద్ద ఉన్న 6.51 క్యారెట్ డైమండ్ రింగ్ పోయిందని చెప్పారు. దాని విలువ అక్షరాలా 75 వేల యూరోలు అని పేర్కొన్నారు. అంటే మన కరెన్సీలో రూ.6.7 కోట్లకు పైనే ఉంటుంది. అంత ఖరీదైన డైమండ్ రింగ్ కనిపించకపోవడంతో ఆ పర్యాటకురాలు శోకసంద్రంలో మునిగిపోయింది.
అయితేతన డైమండ్ రింగ్ కనిపించకుపోవడంతో ఆ పర్యాటకురాలు రిట్జ్ హోటల్ సిబ్బందిపైనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. హోటల్‌లో జరిగిన ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభిం చారు. రిట్జ్ హోటల్ భద్రతా సిబ్బంది కూడా ఆ డైమండ్ రింగ్ వెతికే పనిలో పడ్డారు.
మొత్తం గాలింపు చేపట్టిన తర్వాత చివరికి వ్యాక్యూమ్ క్లీనర్‌లో ఆ డైమండ్ రింగ్‌ను గుర్తించారు. క్లీనింగ్ సమయంలో హౌస్ కీపర్ హోటల్ గదిని శుభ్రం చేస్తున్నప్పుడు.. ఈ డైమండ్ రింగ్ వ్యాక్యూమ్ క్లీనర్‌లోకి వెళ్లి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు తన ఖరీదైన డైమండ్ రింగ్ దొరకడంతో ఆ పర్యాటకురాలు సంతోషం వ్యక్తం చేశారు. తన డైమండ్ రింగ్‌ను వెతికి పెట్టినందుకు హోటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# బంగ్లాలో ఆగని దాడులు




### దుండగుల దాడిలో మరో హిందువు హత్య

ఢాకా: కొంత కాలంగా బంగ్లాదేశ్ లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్లో భాగంగా మరో హిందువు కన్నుమూశాడు. సునమ్‌గంజ్ జిల్లాలో ఓ అల్లరి మూక చేతుల్లో జై మహాపాత్రో అనే హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యోదంతం తీవ్ర కలకలం రేపుతోంది. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లాలో జరిగిన భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకొని గురువారం 19 ఏళ్ల జై మహాపాత్రపై అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహాపాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. హత్య వార్త తెలియగానే స్థానిక హిందూ సమాజం, మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఢాకాలోని పలు ప్రాంతాల్లో శనివారం నిరసన ప్రదర్శనలు జరిగాయి. 'జై మహాపాత్రోకు న్యాయం ' కావాలంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్య అనంతరం దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. 35 రోజుల్లో 11 మంది హిందువుల చనిపోయినట్లు సమాచారం.

# మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం




### భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక

### జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు

### వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

హైదరాబాద్: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను

పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

# మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

### ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



హైదరాబాద్: తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు'
అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

-------

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!



గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఓఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కదా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది.

తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఓఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఓఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఓఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది.

తిరిగి 2024లో

ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఓఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

### జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు

### అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు

అమలాపురం: సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవు
తోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'అడ్డుకుంటామని అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో
ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.
అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



# రూ.5 లక్షలకు రూ.10 లక్షలు.. వడ్డీ, టెన్యూర్




కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పోస్టాఫీసు ద్వారా అందిస్తోన్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ఒకటి. ఇందులో మీ పెట్టుబడి 10 ఏళ్లలోపే రెండింతలు అవుతుంది. అంటే రూ.5 లక్షలు పెట్టిన వారికి రూ.10 లక్షలు వస్తాయి. వడ్డీ రేటు, టెన్యూర్ వంటి పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి. సామాన్య ప్రజలు సైతం పొదుపు చేసే విధంగా పోస్టాఫీసు వివిధ రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలను అందిస్తోంది. వీటికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎలాంటి రిస్క్ అనేది ఉండదు. ఇందులో ఇన్వెస్ట్ చేయడం ద్వారా నష్టపోయే అవకాశం ఉండదు. మంచి ఆదరణ పొందుతున్న స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) ఒకటి. ప్రస్తుతం ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసినట్లయితే మీ డబ్బులు 10 ఏళ్లు నిండక ముందే రెండింతలు అయ్యేందుకు అవకాశం ఉంది. మీరు పెట్టిన డబ్బులను రెట్టింపు చేసేందుకు కిసాన్ వికాస్ పత్ర పథకానికి 115 నెలలు లేదా 9 ఏళ్ల సమయం మాత్రమే పడుతుంది. కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ 2023.... కేంద్ర ప్రభుత్వం అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర ఒకటి. ఇది భారతీయ పోస్టాఫీసు అందిస్తున్న రిస్క్ ఫ్రీ పెట్టుబడి మార్గంగా చెప్పవచ్చు. దేశంలోని చాలా మంది ప్రజలు ఇందులో పెట్టుబడి పెడుతున్నారు. దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టాలని భావించే వారికి ఇంది మంచి స్కీమ్‌గా చెప్పవచ్చు. ఇందులో ప్రస్తుతం 7.5 శాతం మేర వడ్డీ ఇస్తోంది కేంద్రం. అయితే, మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర ఖాతాను ఒక వ్యక్తి లేదా గరిష్ఠంగా ముగ్గురు కలిసి జాయింట్ ఖాతా తీసుకోవచ్చు. మైనర్ల తరఫున గార్డియన్ తెరవొచ్చు. ఈ ఖాతాను ముందస్తుగానూ క్లోజ్ చేయొచ్చు. అయితే, కేవీపీకి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కిందకు వర్తించదు. కిసాన్ వికాస్ పత్రా పెట్టుబడులు ట్యాక్స్ పరిధిలోకి వస్తాయని గుర్తుంచుకోవాలి.

మీ డబ్బులు ఎప్పటికి దబులు అవుతాయి?

కిసాన్ వికాస్ పత్ర అనేది ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం కల్పించే పథకం. ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మీ డబ్బులను రెట్టింపు చేసేందుకు 9 ఏళ్ల 7 నెలల సమయం తీసుకుంటుంది. ఉదాహరణకు మీరు రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేస్తే ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7.5 శాతంతో చూసుకుంటే 9 ఏళ్ల 7 నెలలకు రూ.1 లక్ష అవుతాయి. అలాగే రూ. 5 లక్షలు ఇన్వెస్ట్ చేసినట్లయితే రూ.10 లక్షలు చేతికి వస్తాయి. 10 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత తీసుకుంటే మీకు వడ్డీ రూపంలోనే రూ.5.50 వేల వరకు వస్తాయి. అంటే మొత్తంగా రూ.10.50 లక్షలు చేతికి వస్తాయి.

# 77 శాతం ప్రీమియంతో లిస్టింగ్..




డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ అదరగొట్టింది. ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కు వచ్చింది. దీంతో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు భారీ లాభాలు వచ్చాయి. గ్రే మార్కెట్ ప్రీమియం అంచనా కంటే ఎక్కువ ధరతో లిస్ట్ కావడం గమనార్హం. లిస్టింగ్ తోనే ఒక్కో షేరుకు రూ.610 లాభం ఇచ్చింది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ బంపర్ రిటర్న్స్ ఇచ్చింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయిన డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 790 (అప్పర్ లిమిట్) తో పోల్చితే ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 1,400 వద్ద లిస్ట్ అయింది. అంటే ఈ ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లు ఒక్క షేరుకు తొలి రోజే రూ. 610 చొప్పున లాభం పొందారు. ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు, అలాగే సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ ఉపయోగించనుంది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 13 వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 15 వ తేదీతో ముగిసింది. ఈ క్రమంలో డామ్స్ ఐపీఓకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఏకంగా 93 రెట్లు మేర ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన భాగం 69 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ అయింది. ఎన్ఐఐలు 66 రెట్లు, క్యూఐబీ విభాగం 116 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ స్థిరమైన రెవెన్యూ, లాభాల వృద్ధితో ఆర్థికపరంగా ఆకర్షణీయమైన ట్రాక్ రికార్డును కలిగి ఉంది. ఈ క్రమంలో ఈ ఐపీఓకు మంచి స్పందన లభించింది. షేర్లను దక్కించుకునేందుకు ఇన్వెస్టర్లు బిడ్లు దాఖలు చేశారు. డామ్స్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర అంచనా ముందు నుంచే ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తుంది. తక్షణం పొందే లాభాల కంటే భవిష్యత్తులో లాభాలు ఇంకా ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ వెల్త్ హెడ్ శివాని న్యాతి తెలిపారు. అందుకే దీర్ఘకాలిక లాభాల కోసం చూసేవారు ఈ షేర్లను హోల్డ్ చేయాలని సూచించారు. అయితే స్వల్పకాలికి లభాలు పొందాలనుకుంటున్నవారు షేర్లను తక్షణమే విక్రయించుకోవచ్చని తెలిపారు. డామ్స్ ఇండస్ట్రీస్ దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయంగా 40 పైగా దేశాల్లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ డామ్స్ కింద అనేక రకాల స్టేషనరీ,ఆర్ట్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2023 ఆర్థిక ఏడాదిలో కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 41 శాతం తగ్గి రూ. 403 కోట్లకు క్షీణించింది. ఏడాది క్రితం లాభంతో పోలిస్తే రూ. 6 కోట్ల నష్టాన్ని చవిచూసింది. జేఎం ఫైనాన్షియల్, బీఎన్ పీ పరిబాస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బ్యాంకర్లుగా వ్యవహరించాయి. ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ ఇండియా షెల్టర్ ఫైనాన్స్ షేర్లు ఇష్యూ ధర రూ.493 తో పోలిస్తే బీఎస్ఈలో 24.27 శాతం లాభంతో రూ.612.70 వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 26.77 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 6,236.26 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు 30 షేర్లపై కనీసం రూ.14,790 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వారు లిస్టింగ్ లో ఒక్కో లాట్ పై రూ.3,591 లాభాన్ని పొందారు.

# లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేశారా?




బ్యాంకులో లాకర్ తీసుకున్నారా? అయితే మీకో అలర్ట్. లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసేందుకు డిసెంబర్ 31 వరకే అవకాశం ఉంది. గడువు ముగిసేలోపు రెన్యువల్ అగ్రిమెంట్ పై సంతకం చేయాలి. లేదంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దేశంలోని దాదాపు అన్ని బ్యాంకులు లాకర్ సర్వీసులను ఆఫర్ చేస్తున్నాయి. కస్టమర్లు తమ విలువైన వస్తువులను ఇందులో దాచుకోవచ్చు. వాటికి బ్యాంకులు భద్రత కల్పించినందుకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకోసం కస్టమర్, బ్యాంక్ మధ్య అగ్రిమెంట్ ఉంటుంది. ఇలా బ్యాంకు లాకర్ తీసుకున్న కస్టమర్లు తమ లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్లను రెన్యువల్ చేసుకోవడానికి గడువు 2023 డిసెంబర్ 31 తో ముగుస్తుంది. 2022 డిసెంబర్ 31కు ముందు బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్ సమర్పించిన అకౌంట్ హోల్డర్స్.. రివైజ్డ్ అగ్రిమెంట్‌పై సంతకం చేసి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లో అందజేయాలి. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. డిసెంబర్ 31 గడువు లోపు అగ్రిమెంట్ రెన్యువల్ చేయకపోతే లాకర్‌కు యాక్సెస్ నిరాకరించవచ్చు. అదనపు ఛార్జీలు భరించాల్సి రావచ్చు. కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపరచడానికి, రెన్యువల్ ప్రాసెస్ క్రమబద్ధీకరించడానికి ఆర్‌బీఐ రివైజ్డ్ లాకర్ అగ్రిమెంట్ చేయాలని బ్యాంకులకు సూచించింది. బ్యాంకులు అగ్రిమెంట్ ఎగ్జిక్యూషన్ కోసం స్టాంప్ పేపర్లను సరఫరా చేయవచ్చు లేదా బ్రాంచ్‌ల్లో వాటిని అందుబాటులో ఉంచడానికి విక్రేతలతో ఒప్పందం చేసుకోవచ్చు. దీనివల్ల కస్టమర్లు స్టాంప్ పేపర్ల కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. మరో వైపు.. అగ్రిమెంట్స్‌పై సంతకం చేయడానికి బ్యాంకులు ఇ-స్టాంప్ ఫెసిలిటీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఇంటిగ్రేట్ చేసే అవకాశం ఉంది. కస్టమర్‌లు ఏ ప్రదేశం నుంచి అయినా డిజిటల్‌గా సైన్ చేసి అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయవచ్చు. రెండు పార్టీలు సంతకం చేసిన రెన్యూవ్డ్ అగ్రిమెంట్ నకిలీ కాపీని లాకర్ హోల్డర్‌కు అందజేస్తారు. ఒరిజినల్ బ్యాంక్ వద్ద ఉంటుంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్‌ల సేఫ్టీ, సెక్యూరిటీ నిర్ధారించే బాధ్యతను బ్యాంకులపై ఉంచింది ఆర్‌బీఐ. ప్రకృతి వైపరీత్యాలు, ఊహించని సంఘటనల సహా సేఫ్ డిపాజిట్ వాల్ట్ శ్రేయస్సుకు భంగం కలిగించే సంఘటనల ను నిరోధించడానికి బ్యాంకులు తగిన చర్యలు తీసుకోవాలి. లాకర్‌లోని వస్తువుల కు బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగిం దని తేలితే, కస్టమర్‌కు కచ్చితంగా పరిహా రం చెల్లించాలి. లాకర్ల భద్రతను నిర్ధారించడం బ్యాంకుల బాధ్యత. లాకర్ అగ్రిమెంట్‌లో లాకర్ యాక్సెస్, పరిమితుల విధానాలు ఉంటాయి. ఊహించని సంఘట నలు ఎదురైనప్పుడు బ్యాంక్ బాధ్యతను వివరిస్తాయి. లాకర్ నిర్వహణ , ఇష్యూ రిపోర్టింగ్‌కి సంబంధించి కస్టమర్ బాధ్యత లను తెలియజేస్తాయి. అధిక రక్షణను కోరుకునే కస్టమర్‌లు బ్యాంక్ అందించిన బేసిక్ లయబిలిటీ కవరేజీకి మించి సప్లిమెంటరీ ఇన్సూరెన్స్ ఆప్షన్‌లను అన్వేషించవచ్చు.

# రూ.1 లక్ష కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు అదరగొడుతున్నాయి. గత ఆరు నెలల్లోనే ఏకంగా 80 శాతం పెరిగాయి. దీంతో ఆ బ్యాంక్ రూ.1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ సాధించిన మూడో బ్యాంకుకో అవతరించింది. ప్రస్తుతం బ్యాంక్ షేర్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. సరికొత్త గరిష్ఠాలను తాకుతూ రికార్డులు సృష్టిస్తున్నాయి. అలాగే చాలా కంపెనీల స్టాక్‌లు కొత్త శిఖరాలను నమోదు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు సైతం రాణించాయి. భారీగా లాభపడ్డాయి. గత ఆరు నెలల కాలంలో ఈ కంపెనీ షేర్లు ఏకంగా 80 శాతం మేర పెరిగాయి. దీంతో ఈ ప్రభుత్వ బ్యాంక్ కూడా స్టాక్ మార్కెట్ లో తన పేరున రికార్డు నమోదు చేసింది. గత వారాంతం శుక్రవారం డిసెంబర్15 వ తేదీనే 1. 33 శాతం లాభపడి రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ లిస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ఘనత సాధించిన మూడో బ్యాంకుగా అవతరించింది పంజాబ్ నేషనల్ బ్యాంక్. రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ మార్క్ దాటిన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పీఎన్‌బీ కన్నా ముందు దేశీయ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఉన్నాయి. ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5. 79 లక్షల కోట్లుగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కెట్ విలువ రూ. 1. 16 లక్షల కోట్లుగా ఉంది. గత కొన్ని నెలల్లో పీఎన్‌బీ షేర్లు విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత వారం చూసుకుంటే నాలుగున్నర శాతం బలపడింది. అలాగే నెల రోజులుగా చూస్తే 17 శాతం పెరిగింది. అలాగే ఆరు నెలల కాలంలో చూస్తే పీఎన్‌బీ షేర్లు 80 శాతం పెరిగాయి. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 1 . 80 లక్షలు అయ్యేది. ఈ ఆర్థిక ఏడాది 2023-24 రెండో త్రైమాసికంలో పీఎన్‌బీ ఆశాజనక ఫలితాలను ప్రకటించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 327 శాతం పెరిగి రూ. 1, 756 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో పీఎన్బీ నికర లాభం కేవలం రూ. 411. 27 కోట్లుగా ఉంది. బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి ఏడాది క్రితం 10. 48 శాతంగా ఉండగా.. 6. 96 శాతానికి తగ్గింది.

# ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా



డొనాల్డ్ ట్రంప్‌కు షాకిస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష బరిలో ఉన్న వివేక్ రామస్వామి స్పందించారు. ఈ తీర్పును తప్పుపట్టిన వివేక్ రామస్వామి.. ట్రంప్‌కు మద్దతును ప్రకటించారు. ఒకవేళ ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్‌ను అడ్డుకుంటే తాను కూడా ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకుంటానని వెల్లడించారు. మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా డొనాల్డ్ ట్రంప్‌పై కొలరాడో సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి స్పందించారు. ఈ విషయంలో డొనాల్డ్ ట్రంప్‌కు వివేక్ రామస్వామి మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వివేక్ రామస్వామి తప్పుపట్టారు. రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు డొనాల్డ్ ట్రంప్‌కు అనుమతి ఇవ్వకపోతే తాను కూడా ఎన్నికల బరి నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ట్రంప్‌పై కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా వేదికగా వివేక్ రామస్వామి స్పందించారు. ఎన్నికల బ్యాలెట్ నుంచి ట్రంప్ పేరును తొలగించి ఆయనను అనుమతించకపోతే.. తాను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఇతర నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలా చేయని పక్షంలో ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు సమర్థించిన వారు అవుతారని తెలిపారు. ఇలాంటి తీర్పుల కారణంగా అమెరికా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివేక్ రామస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు తనపై ఇచ్చిన తీర్పుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కుట్రలో భాగమేనని ట్రంప్ మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా తనను నిలువరించేందుకు బైడెన్ చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు తనకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని ట్రంప్ తెలిపారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని.. వచ్చే ఎన్నికల్లో తమ చేతిలో ఘోరంగా ఓడిపోతామని తెలిసి కోర్టుల ద్వారా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని ట్రంప్ మండిపడ్డారు.

# అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా తీర్పు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే ఒకసారి అగ్రరాజ్య అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ట్రంప్‌కు అర్హత లేదంటూ కీలక తీర్పును ఇచ్చింది. అయితే ఈ తీర్పును అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కూడా కల్పించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి మరోసారి వైట్‌హౌస్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. 2020లో అధ్యక్ష ఎన్నికల తర్వాత అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై దాడికి సంబంధించిన కేసులో విచారణ జరిపిన కొలరాడో సుప్రీంకోర్టు.. ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటివరకు రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం పోటీ పడుతున్న వారిలో డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో ఉండటంతో అధ్యక్ష బరిలో ఉంటానని ట్రంప్ ధీమాగా ఉన్నారు. తాజా తీర్పుతో ఆ ఆశలకు గండి పడింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్ అనర్హుడని కొలరాడో కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది.

2020 అధ్యక్ష ఎన్నికల అనంతరం క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి డొనాల్డ్ ట్రంప్ వల్లే జరిగిందని కొలరాడో కోర్టు తెలిపింది. అప్పుడు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. ట్రంప్ ఓడిపోవడానికి ఎన్నికల కమిషన్ కారణమంటూ 2021 జనవరి 6 వ తేదీన ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ఆ ర్యాలీ సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు అమెరికా పార్లమెంట్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే ట్రంప్ కారణంగానే క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిందని.. అందుకే ట్రంప్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఏడుగురు సభ్యుల బెంచ్ ప్రకటించింది. అమెరికాలో కొత్తగా ఎన్నికైన జో బైడెన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేందుకు ట్రంప్ కుట్ర చేశారని బలమైన సాక్ష్యాలు ఉన్నట్లు తీర్పు సందర్భంగా కోర్టు వెల్లడించింది.

ఇక ఎన్నికల బ్యాలెట్ నుంచి డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించాలని కొలరాడో సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయనకు కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. అయితే ఈ తీర్పు కేవలం కొలరాడో రాష్ట్రం వరకు మాత్రమే పరిమితం అవుతుందని వెల్లడించింది. అంటే కేవలం కొలరాడో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించనున్నారు. అయితే మిగిలిన రాష్ట్రాలకు మాత్రం ఈ కోర్టు తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. దీంతో 2024 మార్చి 5 వ తేదీన కొలరాడోలో జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ పేరు ఉండదు. దీంతో 2024 నవంబరు 5 వ తేదీన జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అభ్యర్థిత్వంపై ఇది పెను ప్రభావం చూపించనుంది.

అయితే అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఒక అభ్యర్థిపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు.. ఈ తీర్పుపై అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌కు అవకాశం కల్పించింది. ఈ అప్పీల్‌కు వచ్చే ఏడాది జనవరి 4 వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు కొలరాడో సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో కొలరాడో స్టేట్ ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేస్తారా లేదా అనే నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ అటార్నీ.. సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమైంది.

# చైనాలో భారీ భూకంపం..

భారీ తీవ్రతతో సంభవించిన భూకంపం చైనాను తీవ్రంగా వణికించింది. ఈ ఘటనలో ఇప్పటికే చనిపోయిన వారి సంఖ్య వంద దాటిపోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వందలాది భవనాలు కుప్పకూలాయి. జనం ప్రాణ భయంతో పరుగులు తీసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తాజా భూకంప ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చారు. వాయువ్య చైనాలో భూకంపం సృష్టించిన భారీ విధ్వంసంతో ఎటు చూసినా శవాలే కనిపిస్తున్నాయి. భారీ ప్రకంపనల ధాటికి కొన్ని భవనాలు దెబ్బతినగా.. మరికొన్ని భవనాలు కుప్పకూలాయి. ఆ కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. ప్రజలను రక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అర్ధరాత్రి 11.59 గంటలకు వాయవ్య చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో భూకంపం సంభవించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.



ఈ భారీ భూకంపం ధాటికి చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో ఇప్పటివరకు 111 మంది దుర్మరణం పాలైనట్లు చైనా మీడియా జిన్హువా వెల్లడించింది. మరోవైపు.. దాదాపు 200 మంది గాయపడినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ క్రమంలోనే చైనాలో భూకంప పరిస్థితికి సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఆలౌట్ పరిశోధన, రెస్క్యూ ఆపరేషన్లు చేసి ప్రజలను రక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు తీసుకోవాల్సిన అన్ని సహాయక చర్యలను చేపట్టాలని రెస్క్యూ అధికారులను జిన్‌పింగ్ ఆదేశించారు. కూలిన భవనాల శిథిలాల కింద ఉన్నవారిని రక్షించాలని పేర్కొన్నారు. మరోవైపు.. చైనా భూకంప సహాయ ప్రధాన కార్యాలయం, అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ జాతీయ భూకంప.. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌ను గ్రేడ్ 2కు అప్‌డేట్ చేశాయి. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని చైనా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. గన్సు ప్రావిన్సులోని లాన్‌జ్హౌకు 102 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని చైనీస్ మీడియా తెలిపింది. అర్ధరాత్రి సంభవించిన ఈ భారీ భూకంపం కారణంగా పలు ఇళ్లు, రోడ్లు, ఇతర నిర్మాణాలు కొన్ని దెబ్బతిన్నాయని.. మరికొన్ని కూలిపోయాయని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. ఇక భూకంపం భయానికి జనం పారిపోతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భూ ప్రకంపనల ధాటికి ఇళ్లు, అందులోని వస్తువులు కదలడం కూడా వీడియోల్లో కనిపిస్తోంది. ఇక పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడింది. ఇక అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నం అయింది. ఫైర్ అండ్ రెస్క్యూ డిపార్ట్‌మెంట్ 580 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది. 88 ఫైర్ ఇంజన్లు, 12 సెర్చ్ అండ్ రెస్క్యూ డాగ్‌లు, ఇతర సామాగ్రిని భూకంప ప్రభావిత ప్రాంతాల్లోకి తరలించారు. స్థానిక ఉన్నతాధికారులు ప్రభావిత ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భూకంప ప్రభావిత ప్రాంతం వైపు వెళ్లే అన్ని రకాల రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అథారిటీ వెల్లడించింది.

# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్స్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.


తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను




ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# వండిన తర్వాత మాత్రమే తినాలి..








పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..






పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పౌడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే ఎంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..





చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్స్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కొని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..






పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.

# చీకటిలో శోభిత



**పా**న్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో శోభితా ధూళిపాళ ఒకరు. దక్షణాది చిత్రాలతో పాటు బాలీవుడ్‌లోనూ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. పెళ్లి తర్వాత వెండితెరపై కనిపించని శోభిత, పలు వెబ్ సిరీస్ లతో ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు.

శోభితా ధూళిపాళ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సస్పెన్స్ థ్రిల్లర్ 'చీకటిలో'. ఇందులో ఈషా చావ్లా, విశ్వదేవ్ రాచకొండ, చైతన్య కృష్ణ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు నిర్మాణ సారథ్యంలో సురేష ప్రొడక్షన్స్ బ్యానంలో ఈ చిత్రం రూపొందుతోంది. దీనికి తిమ్మరుసు ఫేమ్ శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. ఇన్నాళ్లూ సైలెంట్ గా షూటింగ్ కంప్లీట్ చేసిన మేకర్స్.. ఈ సినిమాని అధికారికంగా ప్రకటించి, ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. రిలీజ్ డేట్ ను కూడా ప్రకటించారు. చీకటిలో' అనేది అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ కోసం రూపొందించిన వెబ్ మూవీ. "చీకట్లు కమ్ముకునే ముందే సంధ్య వచ్చేస్తుంది.. సిద్ధంగా ఉండండి" అంటూ రిలీజ్ చేసిన శోభిత ధూళిపాళ ఫస్ట్ లుక్ పోస్టర్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

సమాజంలోని చీకటి కోణాలను వెలికితీసే క్రమంలో ఆమె ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి అనేది ఈ చిత్ర కథంశం అని తెలుస్తోంది. దీనికి శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చగా.. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. జనవరి 23వ తేదీ నుంచి ప్రైమ్ లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుందని అధికారికంగా ప్రకటించారు. థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ మూవీ ఒక సరికొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర బృందం చెబుతోంది. అక్కినేని కోడలిగా మారిన తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా 'చీకటిలో' కావడం విశేషం. ఫస్ట్ లుక్ పోస్టర్ పై చైతూ స్పందిస్తూ, చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ప్రైమ్ వీడియోలో రాబోతున్న ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ అందుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరోవైపు పా. రంజిత్ దర్శకత్వంలో శోభిత ఓ తమిళ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో ఆర్య విలన్ పాత్ర పోషిస్తున్నారు.

# ఫాంటసీ కామెడీ



ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ సినిమా విజయం ఇచ్చిన ఉత్సాహంతో వెంటనే రెండో సినిమా ప్రకటన కూడా నిహారిక చేసింది. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా ఉమేష్ కుమార్ బన్సాల్ తో కలిసి మానస శర్మ దర్శకత్వంలో నిహారిక ఈ సినిమా నిర్మిస్తోంది. ఈ సినిమాకు తాజాగా 'రాకాస' అనే టైటిల్ ను ఖరారు చేశారు.'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ సోలో హీరోగా నటిస్తున్న తొలి సినిమా ఇదే. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5 బ్యానర్స్‌పై రూపొందుతోన్న 'రాకాస' చిత్రంతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా ఈ సందర్భంగా నిర్మాతలు నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ 'సంగీత్ శోభన్‌ను హీరోగా పరిచయం చేస్తూ మేం స్టార్ట్ చేసిన సినిమాకు 'రాకాస' అనే టైటిల్‌ను ఖరారు చేశాం. ఇదొక ఫాంటసీ కామెడీ మూవీ. ఒక సాంగ్, నాలుగు రోజుల టాకీ పార్ట్ చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. త్వరలోనే దాన్ని కంప్లీట్ చేస్తాం. అనుదీప్ దేవ్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రానికి రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఒక సాంగ్, నాలుగు రోజుల టాకీ పార్ట్ చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది.

# ప్రశంసల వర్షం





**రా**కింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటిస్తున్న 'టాక్సిక్ సినిమా టీజర్ ఇండస్ట్రీ లో ప్రకంపనలు సృష్టి స్తోంది. నిన్న యశ్ బర్త్‌డే సంద ర్భంగా విడుదలైన ఈ టీజర్, సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తూ సినిమా పై అంచనాలను అమాంతం పెంచేసింది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, టీజర్‌తోనే తన మేకింగ్ స్టైల్‌ను బలంగా పరిచయం చేశారు. ముఖ్యంగా ఒక మహిళా దర్శకురాలు ఇంతటి రా, రస్టిక్ యాక్షన్ కాన్సెప్ట్‌ను తెర కెక్కించడంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో వివా దాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు మరింత వేడిని రాజేశాయి. 'టాక్సిక్ష టీజర్‌ను ప్రశంసిస్తూ తన ఎక్స్‌ఖాతాలో పోస్ట్ చేసిన వర్మ, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను ఆకాశా నికెత్తేశారు. "ఇది మహిళా సాధి కారతకు నిలువెత్తు ఉదాహరణ" అని పేర్కొంటూ, ఇంత పవర్‌ఫుల్ విజువల్స్ సృష్టిం చడంలో ఆమె చాలా మంది మగ దర్శకుల కంటే ముందున్నారని అన్నారు. ఆమె విజన్‌కు తాను ఆశ్చర్యపోయానని వర్మ వ్యాఖ్యానించారు. టీజర్‌లో చూపిన విజువల్స్ విమర్శకుల ప్రశంసలు అందు కుంటున్నాయి. శ్మశానంలో అంత్యక్రియల సన్నివేశం, మాఫియా డాన్‌లు, లగ్జరీ కారులో యశ్ స్టైలిష్ ఎంట్రీ, ఆ వెంటనే జరిగే పేలుడు.. ఈ మొత్తం సీక్వెన్స్‌ను ఎంతో స్టైలిష్‌గా చిత్రీకరించారని మెచ్చుకుంటున్నారు. విధ్వంసాన్ని కూడా ఎంతో ఎలిగెన్స్‌తో చూపించడం గీతూ మేకింగ్ లోని ప్రత్యేకతగా అభివర్ణిస్తున్నారు. సోషల్ మీడి యాలో కూడా ఈ టీజర్‌పై భిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు గీతూ మోహన్‌దాస్ ఇండి యన్ సినిమాకు కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారని ప్రశంసిస్తుండగా, గతంలో హింసను వ్యతి రేకించిన ఆమె ఇప్పుడు గ్లోరిఫైడ్ వయ లెన్స్‌తో సినిమా తీయడంపై కొందరు విమర్శలు చేస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం ఇండస్ట్రీలో ఒక కొత్త బెంచ్ మార్క్‌ను సృష్టించడం ఖాయమనిపిస్తోంది. 2026 మార్చి 19న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

# రూమర్లపై క్లారిటీ



**ఇ**టీవల అవికా గోర్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక చిన్న పోస్ట్ పెద్ద చర్చకు దారి తీసింది. 'కొత్త ప్రారంభం' అనే క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన పోస్ట్‌ను చూసి, అవికా తల్లి కాబోతున్నారంటూ సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదల య్యాయి. కొందరు అభి మానులు శుభాకాంక్షలు చెప్పడం మొదలుపెట్టగా, మరికొందరు ఇది ఒక హింట్ అని భావించారు. అయితే ఈ ప్రచారంపై తాజాగా అవికా స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు.

తన గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని అవికా గోర్ ఖం డించారు. తాను తల్లి కాబోతున్నానన్న ప్రచారం పూర్తిగా రూమర్స్ మాత్రమేనని చెప్పారు. అసత్యమైన విషయాలను ఎందుకు ఇంత వేగంగా షేర్ చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మాట లేదా పోస్ట్ చూసి అభిమానులు వెంటనే ఒక నిర్ణయానికి వచ్చే స్తున్నారని అన్నారు. ఇలాంటి వార్తలు తనను అసౌకర్యానికి గురిచేస్తున్నాయని కూడా తెలిపారు.

తెలుగు ప్రేక్షకులకు అవికా గోర్ గురించి ప్రత్యే కంగా పరిచయం అవసరం లేని పేరు. 'ఉయ్యాలా జంపాలా' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె, తొలి ప్రయత్నంలోనే మంచి విజయం అందుకున్నారు. ఆ తర్వాత 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' వంటి సినిమాలతో తన కంటూ ఓ గుర్తింపు తెచ్చు కున్నారు. టీవీ సీరియల్స్ నుంచి సినిమాల వరకు తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగించారు.

వ్యక్తిగత జీవితానికి వస్తే, గతేడాది సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిలింద్ చద్వానీని అవికా వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి తన వ్యక్తిగత జీవితం కూడా తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఇప్పుడు "కొత్త ప్రారంభం" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఆసక్తి పెరిగింది. అవికా చెప్పిన ఆ శుభవార్త ఏంటన్నది తెలుసుకోవాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# కేసు కొట్టివేత



**డ్ర**గ్స్ కేసులో సినీ నటుడు నవదీప్ కు తెలంగాణ హైకోర్టు లో భారీ ఊరట లభించింది. అతనిపై నమోదైన డ్రగ్స్ కేసును కోర్టు కొట్టివేస్తూ కీలక తీర్పు వెల్లడించింది. గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నవదీప్ వద్ద ఎలాంటి డ్రగ్స్ స్వాధీనం కాలేదన్న వాదనతో కోర్టు ఏకీభవించింది. నవదీప్ తరఫున న్యాయవాది వెంకట సిద్ధార్థ్ వినిపించిన వాదనలను పరిశీలించిన న్యాయస్థానం, కేవలం ఎఫ్ఐఆర్‌లో పేరు చేర్చడమే తప్ప స్పాట్‌లో గానీ, ఇతర ఆధారాల్లో గానీ డ్రగ్స్‌కు సంబంధించిన రుజువులు లేవని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేసును కొట్టివేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు ప్రకటించింది.

ఈ కేసు వెలుగులోకి వచ్చినప్పుడు నవదీప్ పేరు మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో డ్రగ్స్ వినియోగం, సరఫరాకు సంబంధించిన విచారణలో భాగంగా గుడిమల్కాపూర్‌లో జరిగిన ఒక ఆపరేషన్ సమయంలో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ క్రమంలో ఎఫ్ఐఆర్‌లో నవదీప్ పేరు చేర్చడంతో, అతను డ్రగ్స్ తీసుకుంటున్నాడన్న ఆరోపణలు, పరారీలో ఉన్నాడన్న కథనాలు సోషల్ మీడియా, టీవీ ఛానళ్లలో విస్తృతంగా ప్రచారం అయ్యాయి. దీంతో నవదీప్ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లిందని ఆయన సన్నిహితులు అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ వార్తలపై స్పందించిన నవదీప్, డ్రగ్స్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. తనను అనవసరంగా ఈ కేసులో ఇరికించారని, తాను ఎప్పుడూ డ్రగ్స్ వినియోగించలేదని వెల్లడించారు. పోలీసులు తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందన్న భయంతో, ముందస్తు రక్షణ కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు, నవదీప్‌ను అరెస్ట్ చేయవద్దని తొలుత మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# భారీగా ట్రోలింగ్



**రె**బల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన తాజా చిత్రం లిది రాజా సాబ్ణ భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి అడుగుపెట్టింది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువార రాత్రి ప్రీమియర్స్ షోలతో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ట్రైలర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసినప్పటికీ, సినిమా అవుట్‌పుట్ ఆశించిన స్థాయిలో లేదన్న అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కథ మొదలైన కొద్ది నిమిషాల్లోనే ఇంట్రెస్ట్ తగ్గిందని, కామెడీ సన్నివేశాలు ఫోర్స్‌గా అనిపించాయని, ఓల్డ్ స్కూల్ ట్రీట్మెంట్ బోర్ కొట్టించిందని రివ్యూలు చెబుతున్నాయి. ఫస్ట్ హాఫ్‌లో ప్రభాస్ నటన తప్ప ఆకట్టుకునే అంశాలు లేవని, కొన్ని వీఎఫ్ఎక్స్ షాట్లు నిరాశపరిచాయని టాక్ వినిపిస్తోంది. సెకండాఫ్‌లో చివరి 30 నిమిషాలు బాగున్నప్పటికీ, అప్పటికే ప్రేక్షకులు డిసప్పాయింట్ కావడంతో క్లైమాక్స్ ఆశించిన ప్రభావాన్ని చూపలేకపోయిందన్న విమర్శలు వస్తున్నాయి.' ది రాజా సాబ్ అబశ్రీశ్రీ'పై మిక్స్‌డ్ టాక్ వచ్చిన నేపథ్యంలో ఈ సినిమా రిలీజ్‌కు ముందే దర్శకుడు మారుతి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత చర్చకు దారితీశాయి. 'ది రాజా సాబ్ణ ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో సినిమా ఫలితంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెబుతూ, అభిమానులు నిరాశ చెందితే నేరుగా తన ఇంటికే రావచ్చని సవాల్ విసిరారు. ఇందుకు సంబంధించిన అడ్రస్‌ను కూడా మైక్‌లోనే ప్రకటించడం అప్పట్లో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని కొల్లా లగ్జూరియా విల్లా నంబర్ 17 తన నివాసమని చెబుతూ సినిమా అవుట్‌పుట్‌పై తనకున్న ధైర్యాన్ని మారుతి ప్రదర్శించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, దర్శకుడి కాన్ఫిడెన్స్‌కు ఉదాహరణగా అభిమానులు చర్చించుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

# మహిళలకు మెసేజ్



**బా**లీవుడ్ బ్యూటీ బిపాషా బసు నిన్న తన 47వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక విలువైన మెసేజ్ ఇచ్చారు. ఫిట్‌నెస్ అంటే కేవలం డైటింగ్ చేసి సన్నగా అయిపోవడం కాదని, శరీరం లోపలి నుంచి ఎంత బలంగా ఉందనేదే నిజమైన ఫిట్‌నెస్ అని ఆమె స్పష్టం చేశారు.

మన దేశంలో జిమ్ కల్చర్ పెద్దగా లేని రోజుల్లోనే బిపాషా ఫంక్ష నల్ ఫిట్‌నెస్ గురించి అందరికీ తెలిసేలా చేశారు. ముఖ్యంగా బరువులు ఎత్తడం (వెయిట్ ట్రెయినింగ్) కేవలం మగ వారికి మాత్రమే కాదు, మహిళలకు కూడా చాలా అవసరమని ఆమె గట్టిగా చెబుతు న్నారు. చాలా మంది మహిళలు వెయిట్ ట్రెయినింగ్ చేస్తే మగవారిలా కండలు వచ్చేస్తాయని భయపడతారు. కానీ అది పూర్తి అపోహ అని నిపుణులు చెబుతున్నారు. ఆడవారిలో కండరాలు పెరగడానికి కారణ మయ్యే హార్మోన్లు తక్కువగా ఉంటాయి కాబట్టి, బరువులు ఎత్తడం వల్ల శరీరం లావుగా మారదు. బదులుగా అనవసరమైన కొవ్వు కరిగి బాడీ మంచి షేప్‌లోకి వస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనత, వెన్నునొప్పి, ఇంకా ఇతర సమస్యల నుంచి బయటపడాలంటే మహిళలకు వెయిట్ ట్రెయినింగ్ చాలా ముఖ్యం.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.